www.aksharadarbar.com
సోమవారం 12, ఆగస్టు 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :161 | పేజీలు : 04 | వెల : 05

రవాణాశాఖ అధికారి
గౌస్ పాషా అరెస్ట్

- డ్రైవర్ సుబ్బారావు, వ్యక్తిగత సహాయకుడు రామునూ అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు
- మానుకోట జిల్లాలో కలకలం

03

వరంగల్ టెక్స్ టైల్ పార్కులో
కొరియా పెట్టుబడులు

- సీఎం రేవంత్ రెడ్డి పిలుపునకు ఫెడరేషన్ సానుకూలత
- దక్షిణ కొరియాలో ముఖ్యమంత్రి బృందం పర్యటన

03

హడలెత్తిస్తున్న సీపీ

- పాలనలో స్పీడ్ పెంచిన వరంగల్ పోలీస్ కమిషనర్
- కమిషనరేట్‌పై మొదలైన అంబర్ కిషోర్ ఝూ మార్క్

- అర్ధరాత్రి సమయంలోనూ ఆకస్మిక తనిఖీలతో వణుకు
- అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా
- గంజాయి, రౌడీయిజం, చీకటి దందాలపై ఉక్కుపాదం
- అవినీతి అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు
- ఇప్పటికే ఒక సీఐ, నలుగురు ఎస్సైలు, ఓ కానిస్టేబుల్ సస్పెన్షన్
- ఇద్దరు హోంగార్డులూ తొలగింపు
- జనగామ సీఐ, ఎస్సైపై బదిలీ వేటు
- ప్రతి రోజూ గ్రీవెన్స్ నిర్వహణతో ప్రజలకు చేరువ
- కమిషనరేట్ పై పట్టు... మేమున్నామంటూ బాధితులకు భరోసా..

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ దూకుడుగా ముందుకు సాగుతున్నారు. సీపీగా బాధ్యతలు స్వీకరించిన మొదట్లో మిస్టర్ కూల్ గా కనిపించిన ఆయన ఆ తర్వాత పాలనపై పూర్తిగా పట్టు సాధించారు. లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ తన మార్క్ చాటుతున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారులు మీ, సిబ్బందిపై వేటు వేసేందుకు వెనుకాడటం లేదు. భూ కబ్జాలు, గంజాయి, మత్తు పదార్థాల రవాణా, సైబర్ నేరాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తూ అక్రమార్కులను హడలెత్తిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలోనూ ఆకస్మిక తనిఖీలు చేపడుతూ చీకటి దందాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. పోలీస్ శాఖలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు, సిబ్బందిపై వేటువేస్తూ వణుకు పుట్టిస్తున్నారు. ఎక్కడైనా ఆరోపణలు వస్తే విచారణ జరిపి వెంటనే కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అదేసమయంలో సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇటీవల సీపీ తీసుకుంటున్న నిర్ణయాలు, బాధితులకు జరుగుతున్న న్యాయం తదితర అంశాలు కమిషనరేట్ పరిధిలో హాట్ టాపిక్ అవుతున్నాయి. సామాన్య ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచుతున్నాయి.

- అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ ఏఈ

రూ. 6 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

అవినీతి నిరోధకశాఖ వలకు మరో అవినీతి చేప చిక్కింది. హనుమకొండలోని నక్కలగుట్ట ఎస్‌బీఐ బ్యాంకు ప్రాంతంలో రూ.6 వేలు లంచం తీసుకుంటూ ఇరిగేషన్ ఏఈ గుగులోత్ గోపాల్ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. పాలకుర్తి మండలం గుడికుంట తండా గ్రామ మాజీ ఎంపీటీసీ బానోత్ యాకు గతంలో చేసిన పనుల బిల్లుల కోసం ఇరిగేషన్ ఏఈ గోపాల్ రూ.10 వేలు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో.. పక్క ప్లాన్ ప్రకారం రూ. 6 వేలు తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఏఈ గోపాల్ ప్రస్తుతం గుడికుంట తండా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. –హన్మకొండ, అక్షరదర్బార్

04

కాటారంలో
ఎనీ టైం మద్యం

- మేడారం జాతరను తలపిస్తున్న బెల్ట్‌షాపులు
- అంతా మా ఇష్టం అంటున్న వైన్స్ ఓనర్లు
- సిండికేట్ చక్రం తిప్పుతున్న రెడ్డి సాబ్
- 'మామూలు'గా తీసుకుంటున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

04

చెరువులో దూకి ఇద్దరి ఆత్మహత్య

తిక్క అంజలి, సంగాల దిలీప్‌గా గుర్తింపు

- మృతులిద్దరిదీ పెడిపల్లి పరిధిలోని మధ్యగూడెం..
- గట్టుపై పల్సర్ బైక్, హ్యాండ్ బ్యాగ్ లభ్యం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య

03

ములుగు జిల్లాలో దారుణం..

- అత్త మామలపై అల్లుడి దాడి..
- ఆస్పత్రికి తరలిస్తుండగా మామ మృతి
- దవాఖానలో చికిత్స పొందుతున్న అత్త
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

హడలెత్తిస్తున్న సీపీ

పాలనలో స్పీడ్ పెంచిన వరంగల్ పోలీస్ కమిషనర్

- కమిషనరేట్‌పై మొదలైన అంబర్ కిషోర్ ఝా మార్క్
- అర్ధరాత్రి సమయంలోనూ ఆకస్మిక తనిఖీలతో వణుకు
- అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా
- గంజాయి, రౌడీయిజం, చీకటి దందాలపై ఉక్కుపాదం
- అవినీతి అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు
- ఇప్పటికే ఒక సీఐ, నలుగురు ఎస్సైలు, ఓ కానిస్టేబుల్ సస్పెన్షన్
- ఇద్దరు హోంగార్డులూ తొలగింపు
- జనగామ సీఐ, ఎస్సైపై బదిలీ వేటు
- ప్రతి రోజూ గ్రీవెన్స్ నిర్వహణతో ప్రజలకు చేరువ
- కమిషనరేట్ పై పట్టు... మేమున్నామంటూ బాధితులకు భరోసా..

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా దూకుడుగా ముందుకు సాగుతున్నారు. సీపీగా బాధ్యతలు స్వీకరించిన మొదట్లో మిస్టర్ కూల్‌గా కనిపించిన ఆయన ఆ తర్వాత పాలనపై పూర్తిగా పట్టు సాధించారు. లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ తన మార్క్ చాటుతున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారులు మీ, సిబ్బందిపై వేటు వేసేందుకు వెనుకాడటం లేదు. భూకబ్జాలు, గంజాయి, మత్తు పదార్థాల రవాణా, సైబర్ నేరాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తూ అక్రమార్కులను హడలెత్తిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలోనూ ఆకస్మిక తనిఖీలు చేపడుతూ చీకటి దందాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. పోలీస్ శాఖలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు, సిబ్బందిపై వేటువేస్తూ వణుకు పుట్టిస్తున్నారు. ఎక్కడైనా ఆరోపణలు వస్తే విచారణ జరిపి వెంటనే కఠిన చ◌ర్లో తీసుకుంటున్నారు. అదేసమయంలో సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇటీవల సీపీ తీసుకుంటున్న నిర్ణయాలు, బాధితులకు జరుగుతున్న న్యాయం తదితర అంశాలు కమిషనరేట్ పరిధిలో హాట్ టాపిక్ అవుతున్నాయి. సామాన్య ప్రజలకు పోలీస్‌శాఖపై నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచుతున్నాయి.

పాలనపై పూర్తి పట్టు..

రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్‌కు ప్రత్యేక స్థానం ఉంది. అలాంటి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అంబర్ కిశోర్ ఝా కొంతకాలంగా పాలనలో పూర్తిగా తన మార్క్ చూపుతున్నారు. గత ఏడాది రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బదిలీపై వచ్చిన ఆయన ఎన్నికల తర్వాత ట్రాన్స్‌ఫర్ అవుతారని అంతా అనుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బదిలీ తప్పదు అనే ప్రచారం జోరుగా సాగింది. కానీ వీటన్నింటినీ పటాపంచలు చేస్తూ, ఎవరూ ఊహించని విధంగా పోస్టింగ్ పక్కాగా ఇక్కడే అన్నది ఇటీవల స్పష్టమైంది. దీంతో ఆయన పాలనపై పూర్తిగా పట్టు బిగించారు. గతేడాది అక్టోబర్‌లో వరంగల్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు గతంలోనూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓఎస్డీగా పనిచేసిన అనుభవం ఉంది. ఈక్రమంలోనే పది నెలల కాలంలో పోలీస్ శాఖతోపాటు సాధారణ ప్రజల్లో సీపీ తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా డిపార్ట్‌మెంట్‌లో అవినీతికి పాల్పడుతున్న అధికారులు, సిబ్బంది భరతం పడుతున్నారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తేలేదన్న సంకేతాలు పంపుతూ అధికారులను హడలెత్తిస్తున్నారు.

అర్ధరాత్రి తనిఖీలు..

కమిషనరేట్‌లో ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు. బాధితులు నేరుగా సీపీని కలుసుకునే వీలు కల్పించడంతో అనేక కేసులు త్వరగా పరిష్కారమవుతున్నాయి. ట్రైసిటీలో అర్ధరాత్రి ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇటీవల వరుసగా వరంగల్ బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్ తోపాటు హన్మకొండ బస్టాండ్ ప్రాంతాల్లోని లాడ్జీల్లో తనిఖీలు చేపట్టారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. మరోపక్క రాత్రి 11:30 నిమిషాల వరకు స్టేషన్‌లో అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. అంతేగాక.. ట్రై సిటీస్ పరిధిలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు జంక్షన్ల వద్ద సిగ్నల్స్ వ్యవస్థను మరింత పటిష్టం చేశారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న మైనర్లను జువైనల్ హోంకు తరలిస్తున్నారు. ప్రత్యేకంగా సీపీ పర్యవేక్షణలో కొనసాగుతున్న టాస్క్ ఫోర్స్‌ను మరింత పకడ్బందీగా మలిచి బాధితులకు సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై విరుచుకుపడుతున్నారు. గంజాయి, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపుతున్నారు. గంజాయిపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు జరిపుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారులు, సిబ్బందికని మందలిస్తున్నారు. ప్రతి రోజూ గ్రీవెన్స్ నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నారు. దీంతో ప్రజలకు మేమున్నాం అనే భరోసాను కల్పిస్తున్నారు.

సస్పెన్షన్ల పర్వం..

గంజాయి కేసులో ఎన్డీపీఎస్ గైడ్ లైన్స్ అనుసరించి దర్యాప్తు చేపట్టకుండా విధుల్లో అలసత్వం ప్రదర్శించినందుకు కొందరు పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. తాజాగా ఆదివారం పర్వతగిరి సీఐ శ్రీనివాస్ నాయక్‌తో పాటు వీఆర్ లో ఉన్న ఎస్సై అనిల్ కుమార్ ను సస్పెన్షన్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో అనిల్ కుమార్ ఐనవోలు ఎస్సైగా ఎస్ఐ పని చేసిన సమయంలో సీఐ శ్రీనివాస్ నాయక్ తో కలిసి ఓ కేసు విషయంలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ఝా ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఐనవోలు, ఆత్మకూరు ఎస్సైలుగా పని చేసిన నవీన్‌ను, సంపత్ ను కూడా సస్పెండ్ చేశారు. ఓ వాహనదారుడి నుంచి లంచం తీసుకుంటూ పట్టుబడిన హన్మకొండ ట్రాఫిక్ ఎస్సై డేవిడ్‌నూ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జఫర్ గడ్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో అలసత్వంతో వ్యవహరిస్తూ, కేసు విచారణలో పోలీస్ ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ, బాధితులకు న్యాయం చేయకుండా నిందితులకు సహకరిస్తూ, తప్పుడు పత్రాలను సృష్టిస్తున్నట్లుగా ఫిర్యాదు రావడంతో జఫర్‌గఢ్ ఎస్సై ఎస్ రవిని ఇటీవల సస్పెండ్ చేస్తూ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాదు వీరితోపాటు గంజాయి కేసులో కేయూ పోలీస్ స్టేషన్ కు చెందిన ఓ కానిస్టేబుల్ ను సస్పెండ్ చేసిన సీపీ ఇద్దరు హోంగార్డులను తొలగించారు. న్యాయమూర్తుల పట్ల దురుసుగా ప్రవర్తించారని కొద్ది రోజుల క్రితం జనగామ సీఐ, ఎస్సైపై బదిలీ వేటు వేశారు. కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళపై లైంగిక దాడి కేసులో ఎస్సై సంపత్ అరెస్టుకు ఆదేశించారు.

శాఖలో కలకలం

మరికొందరు అధికారులపైనా ఇటీవల సీపీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం డిపార్ట్‌మెంట్‌లో కలకలంరేపుతోంది. అంతేగాక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను లూప్ లైన్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేస్తూ సమర్థులైన ఆఫీసర్లకు కీలక స్థానాల్లో పోస్టింగ్ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల జరిగిన సీఐలు, ఎస్సైల బదిలీల్లోనూ సీపీ తన మార్క్ చూపడం కమిషనరేట్ పరిధిలో తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

తొర్రూరు సీఐగా జగదీష్

అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరు నూతన సీఐగా కే.జగదీష్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ టి.సంజీవ్ ఖమ్మం కమిషనరేట్ లోని కూసుమంచికి బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో రామగుండం కమిషనరేట్ లో స్పెషల్ బ్రాంచ్ సీఐగా పని చేస్తున్న జగదీష్ నియామకమయ్యారు. కాగా, నూతనంగా బాధ్యతలు చేపట్టిన తొర్రూరు సీఐ జగదీష్ సోమవారం మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయగా, సీఐకి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష

అక్షర దర్బార్, మహాదేవపూర్:మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఏనప రెడ్డి అర్జున్ అనే వ్యక్తికి ఫోక్సో కేసులో రెండు సంవత్సరాల జైలు శిక్ష పడినట్లు మహాదేవపూర్ పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన 12 సంవత్సరాల బాలికను ప్రేమిస్తున్నానని వేధించినట్లు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చేరబడిన వ్యక్తిని చూసి బాలిక అరవగా గతంలో పని చేసిన ఎస్ఐ అనిల్ కుమార్ బాధితురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టుకు పంపించగా సరైన సాక్షాధారాలు కోర్టులో ప్రవేశపెట్టగా ప్రస్తుతం ఉన్న కోర్టు కానిస్టేబుల్ రమేష్ మరియు వరలక్ష్మి పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు కేసులో ట్రయల్స్ నిర్వహించారని జిల్లా ఫోక్సో జెడ్జి నారాయణ బాబు నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 11 వేల జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

అత్తిర దర్బార్, మహాదేవపూర్ : పక్కనే ఉన్న మహారాష్ట్ర నుండి గంజాయి నిషేధిత గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను మహాదేవపూర్ పోలీసులు అరెస్టు చేశారు.మహారాష్ట్ర లో 415 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి మేడిగడ్డ బ్రిడ్జిపై నుండిద్విచక్ర వాహనంపై తీసుకువస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గ్యారేజ్ వద్ద వాహనాల తనికి నిర్వహిస్తుండగా ఒక పల్సర్ వాహనం అనుమానాస్పదంగా కనబడటంతో తనిఖీ చేయగా కవర్లో గంజాయిదొరికినట్లు ఎస్సై తెలిపారు.కారుపాక శ్రీనాథ్, జగదీష్ అనే యువకులు గంజాయి విక్రయిస్తుండగా పట్టుకుని వాహనాన్ని సీజు చేసి అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి శిక్ష సమాజసేవ

- తీర్పు ఇచ్చిన కోర్టు

అక్షర దర్బార్, హనుమకొండ: ఫుల్ గా మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తి పోలీసులకు చిక్కడంతో ఒక రోజు సమాజ సేవ చేయాల్సిందిగా కోర్టు తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే.. రాజవరం ప్రాంతానికి చెందిన బాబీ శుక్రవారం మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా వేలేరు ఎస్ఐ అజ్మీరా సురేష్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వాహనదారుడు బాబీని పరీక్షించగా వాహనదారుడు పెద్ద స్థాయిలో మద్యం సేవించినట్లుగా నిర్ధారణ అయింది. దీంతో సదరు మద్యం సేవించిన వాహనదారున్ని సోమవారం రెండవ తరగతి కోర్టు న్యాయమూర్తి ఎదుట పోలీసులు హాజరు పర్చడంతో వాహన దారుడు సేవించిన మద్యం మోతాదును పరిశీలించిన న్యాయమూర్తి తొలి సారిగా మద్యం సేవించి వాహనం నడపడాన్ని నేరంగా పరిగణిస్తూ సదరు వాహనదారుడు ఒక రోజు సమాజసేవ చేయాల్సిందిగా తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును అనుసరించి స్థానిక వేలేరు తాసిల్దార్ కొమీ ఎదుట హాజరు పరచడంతో సదరు నిందితుడు తాసిల్దార్ ఆఫీస్ పరిసరాలను శుభ్రం చేయాల్సిందిగా తాసిల్దార్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారుడు సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో పోలీసులు, తాసిల్దార్ పర్యవేక్షణలో పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి శిక్షను పూర్తి చేసాడు.

మహిళల భద్రతే ధ్యేయం

- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి
- ఏ సమస్య ఉన్నా నిర్భయంగా ఫిర్యాదు చేయండి
- జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య

అక్షర దర్బార్,కేసముద్రం : మహబూబాబాద్ జిల్లాలో మహిళల భద్రతే తమ మొదటి ప్రాధాన్యత అని జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, గిరిజన బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థినులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు సోషల్

మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య

మీడియాకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలను, యువతులను వేధింపులకు గురి చేస్తే పోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా షీ టీమ్స్ 8712656935 ,7901142009 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ డీఎస్పీ తిరుపతి, రూరల్ సీఐ సర్వయ్య, షీ టీం ఎస్ఐ సునంద, సిబ్బంది, భరోసా టీం జయశ్రీ, పోలీస్ కళాజాత బృందం, ట్రైబల్ ప్రిన్సిపాల్ సుజాత, ఎస్ఐ మురళీధర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం పీఎస్ సందర్శన

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ పోలీస్ స్టేషన్ ను జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డయల్ 100 కు ఫోన్ రాగానే తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలు

తొర్రూరులో వీధి కుక్కల స్వైర విహారం

- రాత్రి వేళలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

అక్షర దర్బార్,తొర్రూరు: తొర్రూరు పట్టణ కేంద్రంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరిగిపోతోంది. రాత్రి వేళల్లో బయటికి వెళ్లాలంటే పెద్దలు, పిల్లలు, వృద్ధులు వీధికుక్కల చూసి హడలిపో తున్నారు. గత ప్రభుత్వం 'ఎనిమల్ బర్త్ కంట్రోల్ క్లినిక్' ను స్థానిక అంగడి ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు ఆ సెంటర్ ని మూసివేసి వీధికుక్కలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడం విశేషం. వీధుల్లో వీధికుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నా అటువైపు కనీసం వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. కుక్కల బెడదపై పలుమార్లు అధికారులకు విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కుక్కల దాడిలో ప్రాణాలు పోతే తప్ప పరిష్కారం చూపరా? అంటూ మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందించి తొర్రూరు పట్టణంలో వీధి కుక్కల భారీ నుండి స్థానికులను కాపాడాలని కోరుతున్నారు.

చెరువులో దూకి ఇద్దరి ఆత్మహత్య

వరంగల్, అక్షరదర్బార్ : హన్మకొండ జిల్లా పైడిపల్లి పరిధిలోని మద్యగూడెం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తిక్క అంజలి (25), సంగాల దిలీప్ (30) వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రాంచంద్రుని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. దిలీప్‌కు నెక్కొండ మండలం జంజరపల్లికి చెందిన ఓ యువతితో వివాహం అయిందని, వారికి ఇద్దరు పిల్లలున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చెరువు గట్టుపై ఓ పల్సర్ బైక్, అలాగే అంజలికి చెందిన హ్యాండ్ బ్యాగ్ పోలీసులకు లభ్యమైంది. అయితే వివాహేతర సంబంధం కుటుంబసభ్యులకు తెలియడంతో ఆందోళనకు గురై వారు ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకాలి

ఏకు శంకర్ మాదిగ

అక్షర దర్బార్, పరకాల : మాదిగల చిరకాల వాంఛ అయిన వర్గీకరణ సాధించి హైదరబాద్ వస్తున్న దండోరా దళపతి మంద కృష్ణమాదిగకు ఘన స్వాగతం పలకాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, నడికూడ మండల ఇన్చార్జి ఏకు శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం నడికూడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్త సమావేశం మండల కన్వీనర్ సంగాల సుమన్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఏకు శంకర్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి మాదిగ బంధువులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు దుప్పటి ప్రవీణ్, అఖిల్ మాదిగ, దుప్పటి శ్రీకాంత్ మాదిగ, దుప్పటి కార్తిక మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏకు శంకర్ మాదిగ

స్థానిక ఎన్నికల్లో యువతకే అధిక ప్రాధాన్యత

బీజేపీ నాయకుడు రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ యువతకి పెద్దపీట వేస్తూ అధిక ప్రాధాన్యత ఇస్తుందని బీజేపీ నర్సంపేట నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు గంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఇప్పల్ తండా గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు బానోత్ అశోక్, దరావత్ సురేందర్, బానోత్ అనిల్, బానోత్ అశోక్, దరావత్ ప్రవీణ్, దరావత్

మాట్లాడుతున్న రాణాప్రతాప్ రెడ్డి

శరత్, బానోత్ రవి బీజేపీలో చేరగా వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలి

ఏపీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్

అక్షర దర్బార్, దుగ్గొండి: ఉమ్మడి జిల్లాలోని వివిధ

గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇస్తున్న నరేష్

ప్రభుత్వ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ లో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అద్దె గదుల్లో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, తరగతి గదులు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి పాఠశాలల్లో వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో స్వేరోస్ నాయకుడు శనిగరం రాజేంద్రప్రసాద్, రమేష్, రాజు, రవి. పాల్గొన్నారు

టెక్స్ టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు

- సీఎం రేవంత్ రెడ్డి పిలుపునకు ఫెడరేషన్ సానుకూలత
- దక్షిణ కొరియాలో ముఖ్యమంత్రి బృందం పర్యటన

వరంగల్, అక్షరదర్బార్ : వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుల్లో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి చూపుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. ఈక్రమంలోనే కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతోపాటు ప్రపంచస్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. యంగాన్ కార్పొరేషన్ చైర్మన్ కియాక్ సంగ్ , కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సొయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న మాజీ సర్పంచులు

పెండింగ్ బిల్లులను చెల్లించాలి

మాజీ సర్పంచ్ ల వినతి

అక్షర దర్బార్, రేగొండ: తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నామని, మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రేగొండ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం మాజీ సర్పంచ్ ల ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావును కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తే గత రెండేళ్ల నుండి బిల్లులు రాక తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నామని వాపోయారు. సర్పంచులు అప్పులపాలై రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడిందని, సర్పంచులకు బిల్లులు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఏడునూతల నిషిధర్ రెడ్డి, బండారి దేవేందర్, అంబాల చందుగౌడ్, దేవునూరి శ్రీనివాస్, భూక్య నాయక్, లింగంపల్లి ప్రసాద్ రావు, సంతోష్, తిరుపతి, పబ్బ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

కాటారంలో ATM (ఎనీ టైం మద్యం)

- జాతరను తలపిస్తున్న బెల్ట్ షాపులు
- అంతా మా ఇష్టం అంటున్న వైన్స్ ఓనర్లు
- సిండికేట్ చక్రం తిప్పుతున్న రెడ్డి సాబ్
- 'మామూలు'గా తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు

అక్షర దర్బార్,కాటారం : ఏటీఎం దీన్ని ఇన్నిరోజులుగా ఎనీ..టైం..మనీ ట్రాన్సాక్షన్ గా పిలుచుకుంటున్నాం.. ఏ సమయంలోనైనా డబ్బులు తీసుకునేందుగా వీలుగా ఆయా బ్యాంకు సంస్థలు ఏటీఎం మిషన్లో డబ్బులను ఉంచుతారు. కానీ కాటారంలో మాత్రం మరో ఏటీఎంలు రాత్రింబవళ్లు తెరచే ఉంటున్నాయి. వాటినే ఎనీ..టైం..మద్యం...గా సరికొత్త నిర్వచనాన్ని ఏర్పర్చుకుని కాటారంలో బెల్టుషాపుల దందా రాజ్యమేలుతున్నది. ఎంత రాత్రైనా సరే ఎనీటైం, ఎనీ బ్రాండ్ ఆయా షాపుల్లో అందుబాటులో ఉంటాయి. వైన్స్, బెల్ట్ షాపు నిర్వాహకులు సిండికేటుగా మారి తమ వ్యాపారాలను మూడు పువ్వులు...ఆరు కాయలుగా కొనసాగించుకుంటున్నారు. ఇలాంటి ఏటీఎంలను రాత్రింబవళ్లు కాటా రం ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ పచ్చని సం సారంలో యథేచ్ఛగా నిప్పులు పోసుకుంటుండగా సం బంధితశాఖ అధికారులు సినిమా చూసినట్లు చూస్తూ ఆనంద పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

మేడారం జాతరను తలపిస్తున్న బెల్ట్ షాపులు

ఆసియాలోనే అతిపెద్ద జాతరైన మేడారం జాతరలో మద్యం అధికారకంగానే విక్రయించుకునేలా ప్రభుత్వాలు పర్మిషన్స్ ఇస్తుంటాయి. అదే జాతర మాదిరిగా ఎక్సైజ్ శాఖ అధికారులు పర్మిషన్స్ ఇస్తున్నారో ఏమో కాని కాటారంలో మాత్రం బెల్ట్ షాపులు వైన్స్ షాపుల అండదండలతో మేడారం జాతరను తలపిస్తున్నాయి. అవి ఎంతలా అంటే జనాభా ప్రాతిపదికన రేషన్ షాపులు ఎలాగైతే ఉంటాయో అదే విధంగా కాటారంలో ప్రతీ ముప్పయి ఇళ్లకు చొప్పున ఓ బెల్ట్ షాపు ఉండడంతో ఏమేర బిజినెస్ నడస్తుందో ఇట్టే పసిగట్టొచ్చు. కాటారం మెయిన్ సెంటర్ తో పాటు, మంథని, మహదేవపూర్, భూపాలపల్లి, చింతకాని రోడ్ల పరిధిలో 40 బెల్ట్ షాపులు నడుస్తుండగా కాటారం మొత్తంగా సుమారు 70 వరకు బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతండగా మండల వ్యాప్తంగా 300 వరకు ఉంటాయని సమాచారం. ఇక పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు గవర్నమెంట్ జీతం కంటే వైన్స్, బెల్ట్ షాపుల నుండి నెలనెలా వచ్చే మాముళ్లే ఎక్కువని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ఏమాత్రం పట్టించుకోకుండా బెల్ట్ షాపులకు పరోక్షంగా వారే సహకరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

సిండికేటులో చక్రం తిప్పుతున్న రెడ్డిసాబ్

రెడ్డిసాబ్ గా.. పిలుచుకునే హన్మకొండ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి కాటారం సబ్ డివిజన్ మద్యం షాపుల్లో చక్రం తిప్పుతున్నాడు. మద్యం డ్రా సిస్టంలో ఎవరికి వైన్స్ వచ్చినా సరే ఆయన అండర్ లోకి వెళ్లాల్సిందే.. లేదు కూడదు అంటే ఎలాగైనా వారిపై ఒత్తిళ్లకు గురిచేసి మరీ తన ఆధీనంలోకి తెచ్చుకోవడం ఆయన నైజం. గత కొన్నేళ్లుగా కాటారం సబ్ డివిజన్ లోని ఐదు మండలాల పరిధి వైన్స్ షాపుల్లో రెడ్డిసాబ్ రాజ్యమేలుతున్నాడు. ఈ క్రమంలో గతేడాది కాటారం లోని మూడు వైన్ షాపులకు టెండర్లు వేయగా పలువురు వ్యక్తులకు షాపులు దక్కాయి. ఎలాగైనా తన ఆధిపత్యాన్ని చాటుకోవాలనుకున్న సదరు రెడ్డిసాబ్ వారికి నయానో..భయానో అంటగట్టి షాపులను ఛేజిక్కించుకున్నాడు. ఇక అధికారులను మెయింటేన్స్ చేయడం రెడ్డిసాబుకు వెన్నతో పెట్టిన విద్య కాగా అందుకు తగ్గట్లుగానే అన్నీ చూసుకుంటున్నాడు. కాటారంలో రెండు వైన్ షాపులు ఉండగా ఒక షాపు రిటైల్, ఇంకోటి హోల్ సేల్ గా నడిపిస్తూ ఒక్కో క్వార్టర్, బీర్లపై రూ.30 అదనంగా వసూలు చేస్తూ మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. ఇంత బాహాటంగానే సదరు రెడ్డిసాబ్ చక్రం తిప్పుతుండగా సంబంధిత అధికారులు మౌనంగా ఉండడం పట్ల కాటారం మద్యం ప్రియులు అంతా మామూళ్ల మహాత్మేనని పెదవి విరుస్తున్నారు.

'మామూలు'గా తీసుకుంటున్న అధికారులు

కాటారం వైన్స్ షాపుల్లో నిబంధనలకు పాతరేయడంతో పాటు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపుల వ్యవహారాన్ని అరికట్టాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు తమకేం పట్టనట్లుగా 'మామూలు'గా తీసుకుంటున్నారని మద్యం ప్రియులు, ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. కాటారం మండలం కేంద్రంగా ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఉండగా ఎన్నోసార్లు సంబంధిత సీఐ, ఎస్సై స్థాయి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకోవట్లేదని ఆరోపిస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఇక్కడంతా మామూలేనని ఎక్కడైనా చెప్పుకోండంటూ నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నారని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ స్పందించి వైన్స్, బెల్ట్ షాపుల సిండికేట్ ఆగడాలని అరికట్టాలని కోరుతున్నారు.

అత్త మామపై అల్లుడి దాడి..

- ఆస్పత్రికి తరలిస్తుండగా మామ మృతి
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అత్త
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

మంగపేట, అక్షరదర్బార్ : ఆస్తి కోసం ఓ వ్యక్తి మామను హత్య చేశాడు. అత్తను తీవ్రంగా గాయపర్చాడు. ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ దారుణం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నీలాద్రిపేటకు చెందిన గొర్రె నర్సయ్య (60) కూతురు స్వప్నను అదే గ్రామానికి చెందిన మల్లేష్ తో ఇరవై ఏండ్ల కింద పెండ్లి చేశాడు. కట్నం కింద ఎకరం ఇరవై గుంటల భూమి ఇచ్చేందుకు ఒప్పుకున్నారు. అయితే మహేష్ మరో మహిళతో కలిసి జీవిస్తున్నాడు. స్వప్న తన ఇద్దరు పిల్లలతో తండ్రి వద్దే ఉంటోంది. కట్నంగా రాసిచ్చిన పొలం అప్పగించాలంటూ మహేష్ అత్తామామల తో తరుచూ గొడవపడుతున్నాడు. ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి మద్యం మత్తులో మహేష్ మామ నర్సయ్యపై దాడికి తె గబడ్డాడు. అడ్డుకోబోయిన అత్తను గాయపర్చాడు. తీవ్రగా యాలైన నర్సయ్యను దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్య లో నర్సయ్య మృతి చెందాడు. మృతుడి భార్యను ఎంజీఎంకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ ఏఈ

రూ. 6 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

హన్మకొండ, అక్షరదర్బార్ : ఏసీబీ వలకు మరో అవినీతి చేప చిక్కింది. హనుమకొండలోని నక్కలగుట్ట ఎస్‌బీఐ బ్యాంకు ప్రాంతంలో రూ. 6 వేలు లంచం తీసుకుంటూ ఇరిగేషన్ ఏఈ గుగులోత్ గోపాల్ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. పాలకుర్తి మండలం గుడికుంట తండా గ్రామ మాజీ ఎంపీటీసీ బానోత్ యాకు గతంలో చేసిన పనుల బిల్లుల కోసం ఇరిగేషన్ ఏఈ గోపాల్ రూ.10 వేలు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో.. పక్కా ప్లాన్ ప్రకారం రూ. 6 వేలు తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఏఈ గోపాల్ ప్రస్తుతం గుడికుంట తండా గ్రామం స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

సర్దార్ పాపన్న జయంతిని విజయవంతం చేయాలి

- సర్వాయి పాపన్న జయంతి వేడుకల నిర్వహణ కమిటీ సభ్యులు గాజర్ల అశోక్

భూపాలపల్లి, అక్షరదర్బార్ : సమాజంలో ఓబీసీ, దళిత, ఆదివాసీ, గిరిజన, బహుజనులు ఐక్యవేదికగా ఏర్పాటైతేనే సమాజంలో ప్రజలు కోరుకుంటున్న మార్పు సాధ్యమవుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ పిలుపునిచ్చారు. భూపాలపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతిని నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకున్న సన్నాహక సమావేశంలో జిల్లాలోని అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొనగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా ఈ నెల 18న నిర్వహిస్తుందని తెలిపారు. ఈ వేడుకలలో మనమంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకోసమే ఈ సన్నహాక సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. బహుజన నేత సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలలో సాదాసీదాగా జరపకుండా భవిష్యత్ తరాలకు ఆయన పోరాటాన్ని ఎత్తిచూపాలని ఆయన స్ఫూర్తిని ఎలుగెత్తి చాటాలని అన్నారు. బహుజనులను ఏకం చేసి నవాబులపై వీరోచితంగా పోరాటం చేసి గోల్కొండ ఖిల్లా పై జెండా పాతి రాజ్యాన్ని పరిపాలించిన రాజుగా, ధీరుడిగా ఆయన చరిత్ర లిఖితమైందని కొనియాడారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని బహుజనులంతా ఏకమై భవిష్యత్ తరాలకు బాసటగా నిలవాలని అన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు ముద్దమల్ల భార్గవ్, మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతెన సమ్మయ్య, నేతకాని సంఘం నాయకులు గుమాస భూమయ్య, సగర సంఘం నాయకులు రమేష్, కుమ్మరి సంఘం నాయకులు ఆకారపు శంకర్, టిపిసిసి కోఆర్డినేటర్ మార్క విజయకుమార్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, పద్మశాలి సంఘం చేనేత సంఘం నాయకులు భీమనాథుని సత్యనారాయణ, వీరభద్రాయ సంఘం శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఫాజిల్, గౌడ సంఘం నాయకులు బుర్ర కుమారస్వామి గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, పులి వేణు గోపాల్ గౌడ్, ఎరుకొండ ప్రకాష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సొతుకు ప్రవీణ్, లారీ అసోసియేషన్ నాయకులు టి. శ్రీనివాస్, నేతకాని సంఘం నాయకులు బౌతు రమేష్, కురుమ సంఘం నాయకులు పిక్కల సారయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు అల్లం శ్రీరామ్ కుమార్, గోపా నాయకులు మార్క కిరణ్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కేతిరి సుభాష్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు శ్యామ్ కోలా, టి పి టి ఎఫ్ నాయకులు బానోత్ సేవ నాయక్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు వెంకటనారాయణ, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు పందిళ్ళ రమేష్, మాదాసు రాజశేఖర్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ నాని, గౌడ సంఘం నాయకులు తాటి అశోక్, నాగపూర్ సమ్మయ్య గౌడ్, ఎస్సీ, ఎస్టీ, బసీ, మైనారిటీ సంఘాల జిల్లా, పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఐక్య కులాల నాయకులు

మాట్లాడుతున్న గాజర్ల అశోక్